**టాప్ న్యూస్**



## సైమాలో పుష్ప రూల్
- నాలుగు అవార్డులతో దుమ్ముదుమారం
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్.. నటిగా రష్మిక మందన్న
- ఉత్తమ చిత్రంగా కల్కి.. మీనాక్షిచౌదరికి క్రిటిక్స్ అవార్డు

03



## కవిత కూడా కొరివి దెయ్యమే
- వేల కోట్లు దోచుకున్నారని ఆమెనే చెబుతున్నారు
- మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు

02

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీ
- గుట్టు రట్టు చేసిన మహారాష్ట్ర పోలీసులు
- రూ. 12 వేల కోట్ల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం
- బంగ్లాదేశ్ యువతి అరెస్టుతో వెలుగులోకి

02


Follow: @ANNTELUGU

07-09-2025

ANN తెలుగు

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 274 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




కంది రామచంద్రారెడ్డి

వీకెండ్ అనాలసిస్

## స్థానికం.. వ్యూహాత్మకం

రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారికి ఉంటాయి. బీసీ రిజర్వేషన్లపై అధికార కాంగ్రెస్ పార్టీ జాప్య రాజకీయం చేస్తుండగా, ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎలా ఒడ్డుకుచేర్చాలన్న అంశంపై సతమతమవుతోంది. కేంద్రప్రభుత్వం సహకరించదని తెలిసినా, రాష్ట్ర సర్కారు వ్యూహాత్మక జాప్య పంథా అనుసరిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్ళు కాగా, స్థానిక ఎన్నికల నిర్వహణలో మాత్రం జాప్యానికి కారణాలు వెతుకుతున్నారన్న అభిప్రాయం విస్తరిస్తున్నది. జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక తర్వాత అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం సర్కారు కూడగట్టుకుంటుందా అన్నదానిపై రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ లో కమిటీలు, పదవుల అంశంలో క్షేత్రస్థాయి క్యాడర్ మనోభావాలను పట్టించుకుంటే.. పార్టీలో ఉత్సాహం పెరిగే అవకాశాలున్నాయి. గులాబీదళపతి కేసీఆర్ మళ్ళీ.. పార్టీపరంగా, బయట సమస్యలు ఎదుర్కొంటుండగా, ఇంటిపంచాయతీ కలవరపెడుతోంది. కాళేశ్వరం అంశంలో కేసును సీబీఐకి అప్పగించడం ద్వారా బిజెపిని, బిఆర్ఎస్ ను ఒకేసారి కార్నర్ చేయవచ్చని కాంగ్రెస్ ముఖ్యులు భావిస్తున్నట్లు కనబడుతోంది. రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరిన్ని సంచలనాలకు సంకేతాలు కనబడుతున్నాయి.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో



# వెళ్లి రా గణపయ్య మళ్లీ రావయ్యా
## గంగమ్మ ఒడికి గణనాధులు

- అడుగడుగునా నీరాజనం పలికిన భక్తులు
- తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా గణేశ్ శోభాయాత్ర
- గణనాథులపై ముంబయిలో విమానంలో నుంచి పూలవర్షం
- దేశవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాలు
- హైదరాబాద్‌లో సీఎం.. నిజామాబాద్‌లో పీసీసీ చీఫ్

**హైదరాబాద్,మహా:** తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా గణేశ్ శోభాయాత్ర కొనసాగుతోంది. శోభాయాత్రను చూడటానికి భక్తులు భారీగా తరలి రాగా, హైదరాబాద్ పరిసరప్రాంతాలన్నీ కిటకిటలాడాయి. భాగ్యనగరంలో గణనాథుడి నిమజ్జనోత్సవం కనుల పండువగా సాగుతోంది.

మిగతా 2లో

### సాదాసీదాగా.. సామాన్యుడిలా..
- సీఎం రేవంత్ సర్ ప్రైజ్
- 45 ఏళ్ళలో ట్యాంక్ బండ్ పై ఫస్ట్ సీఎం
- గణపతి బప్పా మోరియా.. అంటూ స్లోగన్

02




## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మహేశ్ కుమార్ గౌడ్
టీపీసీసీ చీఫ్‌గా ఏడాది పూర్తి.. అభినందించిన సీఎం

02

# ఇవే మన టార్గెట్స్..!
## కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో డీప్ డిస్కషన్స్
- కేసీఆర్ తో కేటీఆర్, హరీశ్, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబీపూర్ రాజు సమావేశం
- కాళేశ్వరం అంశం, కవిత ఆరోపణలు ఎజెండాగా చర్చ
- కవిత పార్టీ పెడితే ఎలా స్పందించాలో దళపతి దిశానిర్దేశం
- ఏమీ చేసినా ఆమె ఇష్యూపై ఎవరూ ఎక్కువగా మాట్లాడొద్దని అల్టిమేటం
- కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలని కేసీఆర్ సూచన

03



# వెళ్లి రా గణపయ్య మళ్లీ రావయ్యా

(మొదటిపేజీ తరువాయి)

## గంగమ్మ ఒడికి గణనాధులు

### అడుగడుగునా నీరాజనం పలికిన భక్తులు

- తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా గణేశ్ శోభాయాత్ర
- గణనాథులపై ముంబయిలో విమానంలో నుంచి పూలవర్షం
- దేశవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాలు
- హైదరాబాద్‌లో సీఎం.. నిజామాబాద్‌లో పీసీసీ చీఫ్

జంట నగరాలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి వస్తున్న గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చుతున్నారు. హైదరాబాద్‌లో అడుగడుగునా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. సాంస్కృతిక నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య విఘ్ననాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. దీంతో పరిసర ప్రాంతాలు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా వినాయకులకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ కోలాహలమైంది. విజయవాడ కృష్ణా తీరం భక్తులతో కోలాహలమైంది. దేశవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాలు వైభవంగా కొనసాతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలోనూ ఈ ప్రక్రియ వేడుకగా సాగుతోంది. నగరంలోని ప్రధాన వీధులు, రహదారులపై భారీ గణపతి విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్ళాయి. మార్గమధ్యలో గణనాథులపై విమానంతో పూలవర్షం కురిపించారు. లక్షలాది మంది ప్రజలు రహదారులపైకి రాగా, ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి.

**గంగమ్మ ఒడిలోకి ఖైరతాబాద్ మహాగణపతి**

గంగమ్మ ఒడిలోకి ఖైరతాబాద్ మహాగణపతి శనివారం మధ్యాహ్నం చేరుకున్నాడు. క్రేన్4 వద్ద మహాగణపతి నిమజ్జనం జరగ్గా, మహాగణపతిని చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో ట్యాంక్ బండ్ పరిసరాలు మార్మోగాయి. అర్ధరాత్రి దాకా నిమజ్జనాలు జోరుగా జరగ్గా, ఇంకా 4వేలకు పైగా పెద్ద విగ్రహాలు ఆదివారం ఉదయం దాకా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగే అవకాశాలున్నాయి. బాలాపూర్ గణేస్ నిమజ్జనం రాత్రి 9గంటల ప్రాంతంలో పూర్తయింది. సాయంత్రం కాగానే.. ట్యాంక్ బండ్ విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. విద్యుత్ కాంతుల నడుమ గణేష్ శోభాయాత్ర దేదీప్యమాణంగా సాగుతోంది. విద్యుత్ కాంతులతో ట్యాంక్ బండ్ పొడవునా తీరొక్క గణపతులు బారులు



తీరిన దృశ్యాలు కన్నులపండుగగా ఉన్నాయని భక్తులు సంతోషపడ్డారు.

**తెలంగాణ వ్యాప్తంగా**

తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా కొనసాగుతోంది. గంగమ్మ ఒడికి గణనాతులు క్యూ కట్టాయి. జై గణేశా..బైబై గణేశా అంటూ నినాదాలతో పల్లెలు, పట్టణాలు మార్మోగుతున్నాయి. గణనాథుడికి బైబై చెప్పేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలు, డీజే పాటలతో హోరెత్తిస్తున్నారు. నిమజ్జన ర్యాలీల్లో యూత్ స్టెప్పులు వేస్తున్నారు. చెరువులు, కుంటల వద్ద వాహనాలతో క్యూలో ఉంటూ గణనాథులను గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. శనివారం అర్ధరాత్రి దాకా నిమజ్జనాలు కొనసాగగా, హైదరాబాద్ తో పాటు చాలా జిల్లాల్లో ఆదివారం మధ్యాహ్నానికి ఇవి పూర్తయ్యే అవకాశాలున్నాయి.



## నిజామాబాద్ గణేష్ శోభాయాత్రలో పీసీసీ చీఫ్ మహేష్

నిజామాబాద్ లో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. జిల్లా కేంద్రంలోని దుబ్బ చౌరస్తా దగ్గర గణేష్ నిమజ్జన శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు మహేష్ కుమార్ గౌడ్. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ కీలక చేశారు మహేష్ కుమార్ గౌడ్. పార్టీలకతీతంగా శోభాయాత్ర జరుగుతోందని.. అందరు భక్తి శ్రద్దలతో ఊరేగింపులో పాల్గొంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అరిష్టాలు తొలగిపోయి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వియకుడిని కోరుకున్నట్లు తెలిపారు మహేష్ కుమార్ గౌడ్.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని.. వినాయకుడిని ఆశీస్సులతో ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు

# సాదాసీదాగా.. సామాన్యుడిలా..

## సీఎం రేవంత్ సర్ ప్రైజ్

- 45 ఏళ్ళలో ట్యాంక్ బండ్ పై ఫస్ట్ సీఎం
- గణపతి బప్పా మోరియా.. అంటూ స్లోగన్

**హైదరాబాద్, మహా:** సాదాసీదాగా సామాన్యుడిలా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్ పై భక్తులకు సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చారు. ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం పూర్తవడంతో.. ఇతర విగ్రహాల నిమజ్జన ప్రక్రియ వేగం పుంజుకుంది. గణేష్ నిమజ్జనం వేళ హుస్సేన్ సాగర్ సమీప ప్రాంతాల్లో, శోభాయాత్ర మార్గాల్లో భక్తుల సందడి నెలకొంది. ఈ సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మాత్తుగా ట్యాంక్ బండ్ వద్దకు చేరుకున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి కాన్వాయ్ లేకుండా, వీఐపీ ట్రాఫిక్ క్లియరెన్స్ లేకుండా పరిమిత వాహనాల్లో మాత్రమే అక్కడికి చేరుకున్నారు. సాధారణ పౌరుడిలా ట్యాంక్‌బండ వద్ద భక్తుల సందడిని పరిశీలించారు. గడచిన 45 ఏళ్ళలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇతా నిమజ్జన సమయంలో వచ్చి పరిశీలించలేదని, మొట్టమొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ను మాట్లాడాలని ఉత్సవ కమిటీ సభ్యులు రిక్వెస్ట్ చేసినా, మాట్లాడకుండా గణపతి బప్పా మోరియా అంటూ స్లోగన్స్ ఇచ్చి ఉత్సాహం నింపుతూ వెళ్ళిపోయారు.

**నిమజ్జనాలు ముగిసేవరకు ఇదే స్ఫూర్తితో..**

రేవంత్ రెడ్డి వెంట అతికొద్ది మంది సెక్యూరిటీ, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి మాత్రమే ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సింపుల్‌గా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుని కారు దిగి నడవడం ప్రారంభించారు. దీంతో జనాలు కూడా కొంత ఆశ్చర్యానికి గురయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించగా... సెక్యూరిటీ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. అనంతరం భక్తులకు, సందర్శకులకు అభివాదం చేస్తూ రేవంత్ రెడ్డి ముందుకు కదిలారు. అలాగే సెక్రటేరియట్ ఎదుట ఉన్న భాగ్యనగర్ ఉత్సవ సమితి వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి భక్తులకు అభివాదం చేయడమే కాకుండా.. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన ప్రక్రియ విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. నిమజ్జనాలు ముగిసేవరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.







# హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీ

- గుట్టు రట్టు చేసిన మహారాష్ట్ర పోలీసులు
- రూ.12 వేల కోట్ల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం
- బంగ్లా దేశ్ యువతి అరెస్టుతో వెలుగులోకి

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ చర్లపల్లి ప్రాంతంలో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టును మహారాష్ట్ర పోలీసులు రట్టు చేశారు. మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ అధికారులు నగరంలోని చర్లపల్లిలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. డ్రగ్స్ ఫ్యాక్టరీని సీజ్ చేసిన పోలీసులు.. మొత్తం రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కంపనీలో నిలువ ఉంచిన 32 వేల లీటర్ల రా మెరీటియల్‌ను సీజ్ చేశారు. మొత్తం 13 మందిని అరెస్ట్ చేశారు. తయారీదారులు, సరఫరాదారుల నెట్‌వర్క్‌ను అధికారులు గుట్టురట్టు చేశారు. ఇక్కడి నుంచి దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. కెమికల్ ఫ్యాక్టరీ పేరుతో ఈ దందా చేస్తున్నట్లు పోలీసు విచారణలో తెలిసింది. బంగ్లాదేశీ మహిళను ఇటీవల మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె ఇచ్చిన సమాచారంతో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. 'వాగ్దేవి ల్యాబ్స్' అనే పేరుతో ఈ ఫ్యాక్టరీకి లైసెన్స్ ఉన్నా కూడా.. దాని మాటన లోపల డ్రగ్స్ తయారీ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కర్మాగారం నుండి ఉత్పత్తి డ్రగ్స్‌ను మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. గత నెలలో మహారాష్ట్ర పోలీసులు ఒక విదేశీ మహిళ సహా 12 మందిని అరెస్టు చేశారు.వారి నుండి 100 గ్రాముల డ్రగ్స్‌తో పాటూ రూ.25లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఫ్యాక్టరీ యజమాని శ్రీనివాస్, అతని సహచరుడు తానాజీ పాథే ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీలో తనిఖీల అనంతరం అదుపులోకి తీసుకున్న వారిని విచారించి పూర్తి వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## డీకే శివకుమార్‌తో మంత్రి ఉత్తమ్ దంపతుల భేటీ

**బెంగళూరు, మహా:** తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ని బెంగళూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయాలు, కర్నాటక, తెలంగాణ రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ ఆర్మీ పూణే సదరన్ కమాండ్‌కు చెందిన జనరల్ ఆఫీసర్ కమాండింగ్ – ఇన్ - చీఫ్, లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. దక్షిణ భారత్ ఏరియా జీఓసీ మేజర్ జనరల్ ఆర్ఎన్ శ్రీనివాస్, జీఓసీ, తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.- మహా, హైదరాబాద్




# కవిత కూడా కొరివి దెయ్యమే

- వేల కోట్లు దోచుకున్నారని ఆమెనే చెబుతున్నారు
- మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు

**జోగులాంబ గద్వాల, మహా:** మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత అన్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తు చేశారు. కవిత కూడా కొరివి దెయ్యమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని విమర్శించారు. కవిత కొంత దాచిపెట్టి.. కొంత మూసిపెట్టి మాట్లాడుతున్నారని జూపల్లి ఆరోపించారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతం

## డీజీపీ జితేందర్

**బందోబస్తుకు 15 వేల మంది పోలీసులు**

**జిల్లాల నుంచి అదనపు సిబ్బంది**

**హైదరాబాద్, మహా :** గణేష్ నిమజ్జనం రాష్ట్రంలో ప్రశాంతంగా కొనసాగుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం డీజీపీ తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సమీక్షించారు. శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్, పి అండ్ ఎల్ ఐజీపీ ఎం. రమేష్, శాంతి భద్రతల ఏఐజీ రమణ కుమార్ తదితరులతో కలిసి డీజీపీ మీడియాతో మాట్లాడుతూ,



హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ముందస్తుగానే అన్ని ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశామని సీనియర్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం రెండు గంటల లోపు పూర్తయిందని, సాయంత్రం నుంచి ట్యాంక్‌బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో భారీ ఎత్తున నిమజ్జనాలు జరగుతున్నాయన్నారు. ప్రజలు, మండప నిర్వాహకులు వినాయక విగ్రహాలను త్వరగా నిమజ్జనానికి తీసుకురావాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని డీజీపీ కోరారు. భద్రతా ఏర్పాట్ల కోసం అదనపు సిబ్బందిని ఇతర జిల్లాల నుండి రప్పించామని, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నిమజ్జనాలు ఎక్కడా ఆటంకం లేకుండా ప్రశాంతంగా కొనసాగుతున్నాయన్నారు. డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేస్తూ, డీజీపీ కార్యాలయం, బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలియజేశారు. భద్రతా ఏర్పాట్లలో పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్, ఆర్పీఎఫ్, టీజీఎస్పీ బెటాలియన్స్, తదితర శాఖల సిబ్బంది కూడా పాల్గొంటున్నారని, ఈసారి ఎస్ డీఆర్ఎఫ్ బృందాలు కూడా నిమజ్జన విధులు నిర్వహిస్తున్నారన్నారు. మొత్తంగా దాదాపు 16 వేల మంది పోలీసులను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జనం కోసం వినియోగిస్తున్నామని, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలోనే దాదాపు 3 వేల మంది విధులలో ఉన్నారన్నారు. ట్రాఫిక్ కంట్రోల్ కోసం దాదాపు 3 వేల మంది పోలీసులు పని చేస్తున్నారన్నారు. నిమజ్జన కార్యక్రమాలను సమయానుసారం పూర్తి చేసి, పోలీసులు సూచిస్తున్న భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అందరూ సహకరించాలని డీజీపీ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# సైమాలో పుష్ప రూల్

## నాలుగు అవార్డులతో దుమ్ముదుమారం

**ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్.. నటిగా రష్మిక మందన్న**
**ఉత్తమ చిత్రంగా కల్కి.. మీనాక్షిచౌదరికి క్రిటిక్స్ అవార్డు**





**దుబాయ్, మహా:** ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 వేడుకలు 'దుబాయ్ ఎగ్జిబిషన్ సెంటర్, ఎక్స్‌పో సిటీలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మొదటి రోజు తెలుగు, కన్నడ సినిమాలకు సంబంధించి అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో రిలీజైన సినిమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, టెక్నీషియన్లలకు అవార్డులు అందించారు. 'పుష్ప ది రూల్' సినిమాతో ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని రూల్ చేసిన అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి అవార్డు లభించింది. అంతేకాకుండా అలాగే పలు విభాగాల్లో కలిపి 'పుష్ప 2' అత్యధికంగా నాలుగు అవార్డులు సొంతం చేసుకుంది. ఇందులో ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపికవగా, ఉత్తమ నటిగా రష్మిక, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీ ప్రసాద్ అవార్డులు గెలుచుకున్నారు. ఇక సైన్స్ ఫిక్షన్ విభాగంలో తెరకెక్కిన ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' సినిమా ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. దక్కించుకుంది.

**దేవర, హనుమాన్ రికార్డుల జోరు**

2024లో బ్లాక్ బస్టర్ సినిమాల్లో ఒకటిగా నిలిచిన హనుమాన్ కూడా అవార్డుల్లో సత్తా చాటింది. ఈ సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ వర్మకు ఉత్తమ దర్శకుడు క్రిటిక్స్ విభాగంలో అవార్డు దక్కింది. ఇదే సినిమా నుంచి హీరో తేజ సజ్జా ఉత్తమ నటుడు క్రిటిక్స్ విజేతగా నిలిచారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ బ్లాక్‌బస్టర్ దేవర సినిమాకు నుంచి మూడు అవార్డులు దక్కాయి. ఉత్తమ గీత రచయితగా రామ్ జోగయ్య శాస్త్రికి అవార్డు దక్కింది. ఉత్తమ గాయనిగా శిల్పా రావు ఎంపికైంది. ఈ ఇద్దరికీ చుట్టమల్లె పాటకు అవార్డు వరించింది. ఇక దేవర సినిమాటోగ్రాఫీకిగాను రత్నవేలు అవార్డు అందుకున్నారు.

**2025 సైమా అవార్డ్ విన్నర్స్ (తెలుగు)**

ఉత్తమ చిత్రం – కల్కి 2898 ఏడీ
ఉత్తమ నటుడు – అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి – రష్మిక మందన్నా (పుష్ప 2)
ఉత్తమ దర్శకుడు – సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) – ప్రశాంత్ వర్మ (హనుమాన్)
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) – తేజ సజ్జా (హనుమాన్)
ఉత్తమ నటి (క్రిటిక్స్) – మీనాక్షి చౌదరి
ఉత్తమ సహాయ నటుడు – అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ సహాయ నటి – అన్నే బెన్
ఉత్తమ హాస్యనటుడు – సత్య (మత్తు వదలర 2)
ఉత్తమ సంగీత దర్శకుడు – దేవి శ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ గీత రచయిత – రామ్ జోగయ్య శాస్త్రి (చుట్టమల్లె)
ఉత్తమ గాయకుడు – శంకర్ బాబు కందుకూరి
ఉత్తమ గాయని – శిల్పా రావు (చుట్టమల్లె)
ఉత్తమ ప్రతినాయకుడు – కమల్ హాసన్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ పరిచయ నటి – పంకూరి, భాగ్యశ్రీ బోర్స్ (మిస్టర్ బచ్చన్)
ఉత్తమ పరిచయ నటుడు – సందీప్ సరోజ్
ఉత్తమ పరిచయ దర్శకుడు – నంద కిషోర్ యేమని
ఉత్తమ కొత్త నిర్మాత – నిహారిక కొణిదెల
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – రత్నవేలు (దేవర)

# ఇవే మన టార్గెట్స్..!

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో డీప్ డిస్కషన్స్

- కేసీఆర్ తో కేటీఆర్, హరీశ్, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబీపూర్ రాజు సమావేశం
- కాళేశ్వరం అంశం, కవిత ఆరోపణలు ఎజెండాగా చర్చ..కవిత పార్టీ పెడితే ఎలా స్పందించాలో దళపతి దిశానిర్దేశం
- ఏమీ చేసినా ఆమె ఇష్యూపై ఎవరూ ఎక్కువగా మాట్లాడొద్దని అల్టిమేటం
- కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలని కేసీఆర్ సూచన



**హైదరాబాద్, మహా:** గులాబీ దళపతి, మాజీ సీఎం కేటీఆర్ తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం ఉదయం పార్టీ కీలక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు. కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని మోకిలా వద్ద రూ. 750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్ హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది.

**కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని..**

అదే సమయంలో కాళేశ్వరం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది. సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు. ఇది పూర్తిగా కాళేశ్వరం పై జరుగుతున్న కుట్రగా రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నాయకులకు సూచిస్తున్నారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించి, పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించారు. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. కానీ బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాలతో సమస్యలను ఎదుర్కొంటుంది. వీటికి ఎక్కువ ప్రాధాన్యత రాకుండా ఉండాలంటే.. కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని.. ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలన్న అభిప్రాయం వినిపించింది. ఈ సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

# అమెరికాలో డేంజర్ బెల్స్

## 250 ఏళ్ల అమెరికా చరిత్రలో తొలిసారి తగ్గనున్న జనాభా

**భారీగా పడిపోయిన వలసలు, జననాల రేటు ప్రధాన కారణం**



**మహా:** అమెరికా చరిత్రలోనే ఒక అపూర్వమైన, కీలకమైన పరిణామం చోటుచేసుకోనుంది. సుమారు 250 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అగ్రరాజ్యం జనాభా తొలిసారిగా తగ్గుముఖం పట్టనుంది. వలసలు భారీగా పడిపోవడం, జననాల రేటు క్షీణించడమే ఇందుకు ప్రధాన కారణాలని అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇన్‌స్టిట్యూట్ (ఏఈఐ) తన నివేదికలో వెల్లడించింది. ఏఈఐ అంచనాల ప్రకారం, 2025 సంవత్సరంలో దేశ జనాభాలో తగ్గుదల నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది అమెరికాకు వచ్చే వలసదారుల సంఖ్య 5,25,000 కన్నా తక్కువగా ఉండొచ్చని సంస్థ పేర్కొంది. దీనికి తోడు, గత ఏడాది దేశవ్యాప్తంగా కేవలం 5,19,000 జననాలు మాత్రమే నమోదయ్యాయి. ఈ రెండు లెక్కలను బట్టి చూస్తే, ఈ ఏడాది సుమారు 6,000 మంది జనాభా తగ్గనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా చరిత్రలో ఇంతటి తీవ్రమైన పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదు. లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన భయంకరమైన అంతర్యుద్ధం (సివిల్ వార్) సమయంలో గానీ, ఇటీవలే ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కొవిడ్ 19 మహమ్మారి విజృంభణలో గానీ దేశ జనాభా పెరుగుతూనే వచ్చింది తప్ప ఎన్నడూ తగ్గలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

**క్షీణత ఆగేదెలే..**

ఈ జనాభా క్షీణత ఇక్కడితో ఆగేలా కనిపించడం లేదు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్యామిలీ స్టడీస్ (ఐఎఫ్ఎస్) నిర్వహించిన సర్వే ప్రకారం, రాబోయే 30 ఏళ్ల పాటు అమెరికాలో జననాల రేటు 1.6 వద్దే స్థిరంగా కొనసాగనుంది. ఒక దేశ జనాభా స్థిరంగా ఉండాలంటే ప్రతి మహిళకు జననాల రేటు 2.1గా ఉండాలి. కానీ, ప్రస్తుత రేటు దానికంటే చాలా తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా, డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత దేశం విడిచి వెళ్లిన వలసదారుల సంఖ్య కూడా ఈ పరిస్థితికి ఒక కారణంగా నిలుస్తోంది. ట్రంప్ హయాంలో సుమారు 20 లక్షల మంది వలసదారులు అమెరికాను విడిచి వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. మొత్తం మీద, తగ్గుతున్న జననాలు, వలసలతో అగ్రరాజ్యం ఒక చారిత్రక జనాభా మార్పును ఎదుర్కొంటోంది.

# విద్యార్థులకు ఇబ్బందులుండొద్దు

- త్వరగా శాశ్వత భవనాలకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన మాజీ మంత్రి కేటీఆర్
- జేఎన్టీయూ వీసీ, సాంకేతిక విద్యా కమిషనర్‌తో మాట్లాడిన కేటీఆర్

**సిరిసిల్ల, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిరిసిల్లలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ సిరిసిల్ల ఇంజనీరింగ్ కాలేజీకి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేములవాడలోని డిగ్రీ కాలేజీలో కొనసాగుతున్న ప్రస్తుత తాత్కాలిక తరగతి గదులకు తాళం వేయడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన వార్తను ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేటీఆర్ వెంటనే రంగంలోకి దిగారు. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డితో పాటు, సాంకేతిక విద్యా కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని, త్వరగా శాశ్వత భవనాలకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని సూచించారు. అంతవరకు ప్రస్తుతం నడుస్తున్న తీరుగానే స్థానిక అగ్రహారంలోని డిగ్రీ కాలేజీ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంటనే కాలేజీతో అవసరమైన ఒప్పందం చేసుకొని పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను చెల్లించేలా చూడాలని కోరారు. ఈ అంశంలో సానుకూలంగా స్పందించిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించడంతోపాటు తరగతులకు ఎలాంటి అంతరాయం లేకుండా, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం 2021లో సిరిసిల్లలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసింది. దీని కోసం రూ.402 కోట్లు కేటాయించారు. మొదటి విద్యా సంవత్సరంలో 360 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించారు. ప్రస్తుతం సుమారు 1032 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 700 మందికి హాస్టల్ వసతి కూడా కల్పించారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే, కాలేజీ కమిషనర్ నుంచి తాత్కాలిక వసతి పొడిగింపు ఉత్తర్వులు రానందున, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ తరగతి గదులకు తాళం వేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాన్ని తెలుసుకున్న కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ, టీచింగ్ మరియు వసతికి సంబంధించిన ఈ సమస్యను పరిష్కరించడానికి జేఎన్టీయూ అధికారులు జులైలోనే కాలేజీ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు. వెంటనే ఈ అంశంలో తగిన అనుమతులు, ఆదేశాలు స్థానిక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఇవ్వాలని కేటీఆర్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 2023లోనే మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలం కేటాయించినందున, అక్కడ త్వరగా శాశ్వత భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు తక్షణమే దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంలో వందలాది విద్యార్థుల సమస్యలపై వేగంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడిన కేటీఆర్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.






WEEKEND ANALYSIS వీకెండ్ అనాలసిస్

# స్థానికం.. వ్యూహాత్మకం


రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారికి ఉంటాయి. బీసీ రిజర్వేషన్లపై అధికార కాంగ్రెస్ పార్టీ జాప్య రాజకీయం చేస్తుండగా, ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎలా ఒడ్డుకుచేర్చాలన్న అంశంపై సతమతమవుతోంది. కేంద్రప్రభుత్వం సహకరించదని తెలిసినా, రాష్ట్ర సర్కారు వ్యూహాత్మక జాప్య పంథా అనుసరిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్ళు కాగా, స్థానిక ఎన్నికల నిర్వహణలో మాత్రం జాప్యానికి కారణాలు వెతుకుతున్నారన్న అభిప్రాయం విస్తరిస్తున్నది. జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక తర్వాత అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం సర్కారు కూడగట్టుకుంటుందా అన్నదానిపై రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ లో కమిటీలు, పదవుల అంశంలో క్షేత్రస్థాయి క్యాడర్ మనోభావాలను పట్టించుకుంటే.. పార్టీలో ఉత్సాహం పెరిగే అవకాశాలున్నాయి. గులాబీదళపతి కేసీఆర్ మళ్ళీ.. పార్టీపరంగా, బయట సమస్యలు ఎదుర్కొంటుండగా, ఇంటిపంచాయతీ కలవరపెడుతోంది. కాళేశ్వరం అంశంలో కేసును సీబీఐకి అప్పగించడం ద్వారా బిజెపిని, బిఆర్ఎస్ ను ఒకేసారి కార్నర్ చేయవచ్చని కాంగ్రెస్ ముఖ్యులు భావిస్తున్నట్లు కనబడుతోంది. రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరిన్ని సంచలనాలకు సంకేతాలు కనబడుతున్నాయి.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదాపడటానికి కేవలం పరిపాలనా లోటుపాట్లు కారణం కాదన్న విశ్లేషణలున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వానికి పూర్తి స్థాయి ప్రజా మద్దతు ఉన్నట్లు నిరూపించుకునే అవకాశం లేనందున, సమయం తీసుకుంటూ పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంగా కనబడుతోంది. ఇదే సమయంలో అంతర్గతంగా పార్టీని బలపరిచేందుకు, ఇతర పార్టీల బలహీనతలను గమనించేందుకు సమయం పొందడమే లక్ష్యంగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక తర్వాత ఆ విజయంతో ప్రజల్లోకి వెళ్ళవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి.





కవిత బాంబులతో బిఆర్ఎస్ కు భారీ షాకులు తగిలాయి. కవిత బయటకు వెళ్తుందని ఊహించినా ఈ రేంజ్ లో విరుచుకుపడుతుందని బీఆర్ఎస్ పెద్దలెవరూ అంచనా వేయలేదు. కవిత తాజాగా బీఆర్ఎస్ నేతలపై చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో పెద్ద కుదుపుకు కారణమయ్యాయి. ప్రతిపక్ష నేతలు కూడా హరీష్ రావుపై విమర్శలు చేయడానికి ఆచితూచి వ్యవహరిస్తారన్న అభిప్రాయం ఉంది. అలాంటి హరీష్ రావుతో పాటు సంతోష్ రావును లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు పెనుసంచలనమే అయ్యాయి. తమ ఓటమికి సంతోషే కారణమని ఇప్పటికీ చాలామంది బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు భావిస్తుంటారు. కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. దీన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు కవిత కూడా తనను పార్టీ నుండి సస్పెండ్ చేసినా తగ్గేదెలే అంటూ మొండిగా కార్యాచరణతో ముందుకుపోతోంది. కవిత వ్యాఖ్యలు, కేసులు, నేతల మధ్య విభేదాలు కలిసి పార్టీని సంక్లిష్టమైన దశలోకి నెడుతున్నాయి. నాయకత్వం పై ప్రశ్నలు, శ్రేణుల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. కొంతమంది నాయకులు పార్టీని పునర్వ్యవస్థీకరించాలని ప్రయత్నిస్తున్నా, తాజా వివాదాల నేపథ్యంలో స్పష్టమైన దిశను నిర్ణయించడం పెను సవాలే.

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును అనుమతించడం ద్వారా కాంగ్రెస్ "అవినీతిపై కఠిన చర్యలు" తీసుకుంటుందని, తాము నిర్ణయం తీసుకోకుండా కేంద్రం మీదికి నెట్టేసింద. ఇది ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచే ఆయుధం. సరైన రాజకీయ వ్యూహంతో ముందుకువెళ్తే కాంగ్రెస్‌కు ఇది ప్రయోజనకరంగా మారుతుదని భావిస్తున్నారు. సీబీఐ వంటి కేంద్ర సంస్థలకు అనుమతిచ్చి, భవిష్యత్‌లో బీజేపీకి చర్యలు తీసుకునే అవకాశం కల్పించాలనే వ్యూహంగా కూడా దీన్ని చూడవచ్చు. తక్షణ లాభంకంటే, దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనం కోసమే ఇది చేసిన వ్యూహాత్మక అడుగుగా విశ్లేషిస్తున్నారు. చర్యలు తీసుకుంటే బీఆర్ఎస్ మునుగుతుంది.. తీసుకోకుంటే బీఆర్ఎస్, బీజేపీ ఒకటే నన్న ప్రచారానికి మద్దతుగా చూపవచ్చని కాంగ్రెస్ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు.

బీజేపీ తెలంగాణపై ప్రత్యేకంగా దృష్టి సారించి కొత్త వ్యూహాలతో ముందడుగు వేస్తోంది. రాష్ట్ర స్థాయిలో అసంతృప్తిని ఉపయోగించుకుని నాయకత్వాన్ని విస్తరించేందుకు, సంచలనమైన చర్యలతో ప్రజల్లో స్థానాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోని లోపాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ ఎన్నికల ముందస్తు వ్యూహాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఢిల్లీ కేంద్రంగా కొత్త ప్రణాళిక సిద్ధమవుతోంది. మరోపక్షం రోజుల్లో సంచలనాలకు బిజెపి రెడీ అవుతుందన్న ప్రచారం వ్యాప్తిస్తోంది. స్థానిక ఎన్నికల వాయిదా, కవిత కేసు, కాళేశ్వరం దర్యాప్తు వంటి అంశాలు కలిసి రాష్ట్ర రాజకీయాలను కొత్త దిశలో నడిపే అవకాశం ఉంది. కూటములు మారవచ్చు, కొత్త నాయకత్వం వెలుగులోకి రావచ్చు, ప్రజల మద్దతును ఆకర్షించేందుకు పార్టీలు వ్యూహాలు మార్చుకోవచ్చు. ప్రజల్లో అసంతృప్తిని ఎలా సమర్థంగా సమన్వయం చేయాలనే దిశగా రాజకీయ సమీకరణాల్లో మార్పులు చేర్పులు జరిగే అవకాశాలున్నాయి.

### ఆంధ్రాలో జూనియర్ మంత్రులకు తప్పిన గండం

మంత్రివర్గ మార్పులు ఉండవని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇచ్చిన తర్వాత, జూనియర్ మంత్రులు తాత్కాలికంగా ఊపిరి పీల్చుకున్నట్లు కనిపిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మంత్రుల పనితీరును గమనించిన తర్వాత, చంద్రబాబు నాయుడు గత కొంతకాలంగా పనితీరు సరిగా లేని వారిని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఆగస్టులో మార్పులుండవచ్చని, దసరాకు మార్పులుంటాయని ప్రచారం జరిగింది. కొందరి పదవులు ఊడతాయంటూ ఫొటోలు, పేర్లతోనూ ప్రచారం చేశారు. ఒకరిద్దరి పనితీరుపై అసంతృప్తిగా ఉన్నా ఇప్పటికిపుడు మార్చే ఉద్దేశం లేదని, ఏడాది తర్వాత చూద్దామని చంద్రబాబు ఆశావహులతో అన్నట్లు తెలుస్తోంది. కొత్త మంత్రులకు మద్దతుగా నిలుస్తూ విశ్వాసాన్ని పెంచుతున్నారు. ప్రభుత్వం స్థిరంగా ఉండేందుకు, పరిపాలనను బలోపేతం చేయడానికి ఇదొక వ్యూహంగా చంద్రబాబు భావిస్తున్నారు. రాజకీయంగా అసంతృప్తిని తగ్గించేందుకు, కొత్తగా వచ్చిన మంత్రులకు సమయం ఇవ్వడానికి, ఎన్నికల వరకు ప్రభుత్వ స్థిరత్వాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషిస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో చంద్రబాబుకు చాణక్యుడిగా పేరుంది. అమరావతితో పాటు ఏపీపై బలమైన ముద్ర వేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోంది. ఏపీకి పెద్ద ఎత్తున వస్తున్న నిధులు భవిష్యత్తుకు భరోసాగా కనిపిస్తున్నాయి.

# పీసీసీ చీఫ్‌గా.. సక్సెస్ ఫుల్ ఇయర్

## మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో.. కాంగ్రెస్ ముందడుగు

### ఆదిలాబాద్ లో కేక్ కట్ చేసిన మంత్రి సీతక్క... కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సంబరాలు







**ఆదిలాబాద్, మహా:** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదిలాబాద్ లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ లో మంత్రివర్యులు ధనసరి సీతక్క, ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాస రెడ్డిఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవటం జరిగింది. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు.కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ గారి సూచనలు, సలహాలు పాటిస్తూ కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఇందులో పులి అనిల్ కుమార్, ఓట్నాక్ తిరుపతి, ఆత్రం సుగుణ, గుడిపెల్లి నగేష్, భూపెల్లి శ్రీధర్,కృష్ణా రెడ్డి, జాంటి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# ఓరుగల్లులోని దేవాలయాలకు మహర్దశ

రూ 4.35 కోట్ల వ్యయంతో వరంగల్ తూర్పు లోని 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ మహా;** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టెవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు శనివారం శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని అభివృద్ధి పనులను కూడా నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళికబద్ధంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగంగా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు. కాతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకుగాను ఆయా శాఖల నుండి అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయాలు అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, రామ తేజస్వి శిరీష్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# యూరియాపై అవగాహన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు



**కాటారం,మహా:** యూరియా పంపిణీ విధానం... రైతుల పట్ల బిజెపి, బీఆర్ఎస్ నాయకులకు అవగాహన లేదని రైతులను పక్కదారి పట్టిస్తున్నారని కాటారం మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు శనివారం కాటారంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిజెపి నాయకుడు చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు లు అవగాహనా లేకుండా అనాలోచితంగా మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని సమావేశంలో విమర్శించారు. యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ జరుగుతుందని,రైతులకు కావలసిన యూరియాను అంచనా వేసి ఆయా రాష్ట్రాలకు పంపించాల్సిన బాధ్యత కేంద్రంలోని పిఎం నరేంద్ర మోడీ ప్రభుత్వానిది మాత్రమే అన్నారు. యూరియాకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకున్నా యూరియా కొరతను రాష్ట్ర ప్రభుత్వంపై మా నాయకుడు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై నెపం నెట్టి పత్రికా సమావేశాల్లో మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని తీవ్రంగా తీయబట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొదటి నుండి రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని రైతులపై ఏడు నల్ల చట్టాలు చేసి బలవంతంగా రుద్దగా యావత్ దేశం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ఆ చట్టాలను తొలగించేలా చేయడం జరిగింది. ఈ దేశాన్ని ఈ దేశ సంపదను అంబానీ అదాని చేతుల్లో పెట్టడానికి కార్పొరేట్ వ్యవస్థను తీసుకురావడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అందుకు రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుంది. ఈ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని దానికి పూర్తి బాధ్యత మా బిజెపి పార్టీ ఇదేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ దేనని సాక్షాత్తు చట్టాలు తెలిసిన వ్యక్తి బిజెపి పార్టీకి చెందిన ఎంపీ రఘునందన్ రావు గారు పత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగింది. ఆపరేషన్ సింధూర్ వల్ల యూరియా రావడంలో ఆలస్యం జరిగిందని అందుకు పూర్తి బాధ్యత మాదేనని ఇబ్బందులకు కారణం కూడా మా బిజెపి పార్టీదేనని రఘునందరావు అంగీకరించడం కూడా జరిగిందని అన్నారు. స్థానిక బిజెపి పార్టీ నాయకులు అందుకు విరుద్ధంగా మాట్లాడడం, ప్రవర్తించడం వారి రాజకీయ అవివేకానికి నిదర్శన మని విమర్శించారు.మండలాలలో యూరియా కృత్రిమ కొరతకు కారకులు కూడా బిజెపి పార్టీ వారేనని అందుకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ వారు కూడా పూర్తి బాధ్యత వహించాలని అందుకు రైతులకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చల్ల నారాయణరెడ్డి, పుట్ట మధు మతిభ్రమించి మా నాయకులు శ్రీధర్ బాబు, శ్రీను బాబులపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను రైతులను తప్పుదోవ పట్టించి శాంతంగా ఉన్న ప్రాంతాన్ని కల్లోల ప్రాంతంగా మార్చాలని కుట్ర పన్నుతున్నారని అందుకు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని రాబోవు కాలంలో ప్రజల చేతిలో శిక్ష తప్పదని కాంగ్రెస్ నాయకులు ఇరు పార్టీలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి,టి పి సి సి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, డిసిసి జనరల్ సెక్రటరీ కుంభం స్వప్న,జిల్లా కిసాన్ శాల అధ్యక్షుడు వన్నం వంశవర్ధన్ రావు, యువజన కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్,మండల ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి,మండల మహిళా విభాగం అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి ,మాజీ ఉపసర్పంచ్ కొట్టే ప్రభాకర్,మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అజీజ్,మాజీ సర్పంచి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చీమల రాజు, మంత్రి నరేష్,మంత్రి ప్రభాకర్,రమేష్ పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వరంగల్ మహా;** ముస్లింలు పవిత్రంగా భావించే మిలాద్ఉన్నబీ పండుగ శుక్రవారం వరంగల్ తూర్పులో వేడుకగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. మండి బజార్ లోని జెండా గద్దె వద్ద జెండా కమిటీ నిర్వాహకులు ఎంఏ బాసిత్ తాహెర్ ఆధ్వర్యంలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త 1500వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాల తో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం జెండా కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్దుల్ బాసిబ్ తాహెర్, నన్నపునేని నరేందర్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, కమిటీ సభ్యులు,మాజీ కుడా డైరెక్టర్ మోడం ప్రవీణ్ కుమార్, మైనారిటీ సోదరులు, పాల్గొన్నారు.



# పోలీస్ సేవలు భేష్

భక్తుని ప్రాణాలు కాపాడిన ఎస్ఐ, కానిస్టేబుల్

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉరుసు గుట్ట వద్ద నిమజ్జనానికి వచ్చిన భక్తుడు ట్రాక్టర్లో కూర్చుని వీక్షిస్తుండగా ఒక్కసారిగా కాళ్లు చేతులు ఆడిస్తూ నురగ కక్కు తూ ఫిట్స్ రావడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న మిల్స్ కాలనీ ఎస్సై శ్రవణ్, కానిస్టేబుల్ చందు సకాలంలో స్పందించి వెంటనే కానిస్టేబుల్ చందు చెరువు వద్ద నుండి తన భుజాల మీద వేసుకుని వచ్చి అత్యవసర చికిత్స ను అందించి అతడి ప్రాణాలు కాపాడారు. భక్తుడు మేల్కోనడంతో అందరు ఊపిరి పీల్చు కున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఆదర్శ ప్రిన్సిపాల్ కృషిత

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు జిల్లా స్థాయి అవార్డు..



**కాటారం, మహా :** కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపాల్ జనగామ కృషిత జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. శనివారంఐడిఓసి కార్యాలయంలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ వారిని వివిధ రంగాల్లో దేశ , విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రిన్సిపల్ కృషితను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాతో సన్మానించి, షీల్డ్ ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృషిత మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 21వ శతాబ్దం నైపుణ్యాలు, ఆధునిక విద్య బోధన అందిస్తూ అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది ఉత్తమ పౌరులను దేశానికి అందించడమే లక్ష్యంగా ఆదర్శ విద్యా సంస్థ 36 ఏళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృషిత ను ట్రస్మా ప్రతినిధులు, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, ట్రస్మా ప్రతినిధులు సాంబయ్య, సంపత్ రావు, తదితరులు ఉన్నారు.

## రికార్డ్ స్థాయిలో పదివేల విగ్రహాల నిమజ్జనం

జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పాయి

**వరంగల్ మహా;** వరంగల్ నగరానికి సంబంధించిన అన్ని నిమజ్జన ప్రాంతాల ప్రత్యేక అధికారుల నివేదిక ప్రకారం మధ్యాహ్నం 2 గంటల వరకు నిమజ్జనం పూర్తయిందని, విగ్రహాల సంఖ్య పెరగడం, ఆలస్యంగా తెల్లవారుజాము వరకు శోభాయాత్రలు జరగడం వల్ల చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద కొంత గ్యాప్ ఏర్పడిందని, అదనంగా సిబ్బందిని పిలిపించి ఆలస్యంగా వచ్చిన విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి నేడొక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం (6500) తో పోల్చుకొంటే ఈ సంవత్సరం రికార్డ్ స్థాయిలో పదివేల వరకు విగ్రహాల సంఖ్య పెరిగాయని అన్నారు. జిడబ్ల్యుఎంసి పక్షాన అన్ని శాఖల సమన్వయంతో చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 36 గంటల పాటు సిబ్బంది శ్రమకూర్చి సేవలు అందించారని, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహణకు సేవలందించిన ప్రతి ఒక్కరికి కమిషనర్ అభినందనలు తెలిపారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో ఓటర్

జెడ్పి సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**భూపాలపల్లి, మహా :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, మండల పరిషత్ సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు ఎన్నికల నిర్వహణలో ఓటరు జాబితా పోలింగ్ స్టేషన్లు రూపకల్పనపై శనివారం షెడ్యూల్ విడుదల చేసినట్లు జడ్పి సీఈఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ జిల్లా ఎన్నికల అధికారులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ అనుమతితో పోలింగ్ స్టేషన్ల జాబితా సిద్ధం చేసి తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. షెడ్యూల్: ఎంపిటిసి, జడ్పిటిసి పోలింగ్ స్టేషన్ల వారిగా ముసాయిదా ఓటరు జాబితా 06.09.2025 తేదిన ప్రకటించినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జిల్లా స్థాయిలో 08.09.2025, మండల స్థాయిలో 08.09.2025, అభ్యంతరాలు, సూచనల స్వీకరణ 06.09.2025 నుండి 08.09.2025 వరకు అభ్యంతరాలు, సూచనల పరిష్కారం. 09.09.2025,పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ప్రచురణ 10.09.2025.ఈ ప్రక్రియ మొత్తం 10.09.2025 నాటికి పూర్తిచేయాలని కమిషన్ ఆదేశించినట్లు ఆమె తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు సహకరించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో తుది ఓటరు జాభితా, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సహకరించాలని సూచించారు.



## ప్రమాణాలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వరంగల్ మహా;** టిఎస్బి పాస్ లోని నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం అక్యూపెన్సీ సర్టిఫికెట్ జారీ కోసం నగర పరిధి లోని బాలసముద్రం వడ్డేపల్లి సుబేదారి శాయంపేట ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవన నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే క్రమం లో వాస్తవ సమాచారాన్ని సూచించిన ధృవ పత్రాలను జత చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించే క్రమంలో అక్యూపెన్సీ సర్టిఫికెట్ లు అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపి లు రజిత, ఎర్షాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రేన్లు లేక వినాయక నిమజ్జనానికి ఆటంకం

అధికారులపై మండిపడ్డ నిర్వాహకులు.. ఏర్పాట్లను పరిశీలించిన మేయర్



**వరంగల్ మహా;** వినాయక నిమజ్జనానికి జిడబ్ల్యూ ఎంసి ద్వారా 1కోటి 20 లక్షల ప్రత్యేక నిధులు కేటాయించారు. ఏర్పాట్ల ల్లో కొన్ని లోటు పాట్లు ఉన్నప్పటికీ పోలీస్ కమిషనర్, మేయర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో శనివారం తెల్లవారుజాము వరకు నిమజ్జనం సాఫీగా సాగింది. నగరంలో శనివారం సాయంత్రం వరకు వినాయక నిమజ్జనం కొనసాగింది. కాగా ఉర్సు గుట్ట చెరువు, చిన్న వడ్డెపల్లి చెరువుల వద్ద శనివారం మధ్యాహ్నం కొన్ని భారీ విగ్రహాలు రాగా అక్కడ క్రేన్లు, సిబ్బంది లేకపోవడంతో నిర్వాహకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్పొరేషన్ నిధుల ద్వారా లక్షలు ఖర్చుపెట్టి నిమజ్జనానికి క్రేన్లు అందుబాటులో లేకపోవడం పై కార్పొరేటర్ మరుపల్ల రవి, ఆయా ఉత్సవ కమిటీ నిర్వాహకులు సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పై నగర మేయర్ గుండు సుధారాణి శనివారం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనం తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రక్రియలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలని శుక్రవారం నుండి పూర్తి స్థాయి లో నిమజ్జనం ప్రారంభం అయిందని ఈప్రక్రియ కొనసాగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్రేన్లు అందుబాటులో ఉంచడమే కాకుండా విద్యుత్, లైట్ లు ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని నిమజ్జనం అయి పోయేవరకు అధికారులు అందుబాటులో ఉండాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు



## హత్య కేసులో ఆరుగురి నిందితుల అరెస్ట్

రిమాండ్ కి తరలింపు

**భూపాలపల్లి, మహా :** కిడ్నాప్ గురైన యువకుడు హత్యగా మారిన కేసును రెండు రోజుల వ్యవధిలోనే భూపాలపల్లి పోలీసులు చాకచక్యంగా చేదించారు. భూపాలపల్లి జిల్లాలో ఇటీవల మిస్సింగ్ అయిన మహిళల హత్య గురైనట్లు పోలీసులు నిందితులను పట్టుకొని శభాష్ అనిపించారు. ఈ నెల 4 తేదీన నమోదైన కిడ్నాప్ కేసులో, భూపాలపల్లి రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన ఎండి బాసిత్(20), కిడ్నాప్ కి గురయ్యారు. పాత కక్షలు మనసులో పెట్టుకొని ఆరుగురు వ్యక్తులు ఎం డి బాసిత్ యువకుడ్ని కలిసి హతమార్చినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు తెలిపారు. డిఎస్పి మాట్లాడుతూ ఆరుగురు నిందితులు భూపాలపల్లి పట్టణానికి చెందిన యువకులు చెందిన రాదపాక భాస్కర్ అలియాస్ బబ్లు(22), బుస్స ప్రశాంత్ అలియాస్ సోను(28), గాజుల కుషాల్ (26),పందిల్ల శ్రవణ్(22),బరిగల ప్రణయ్(23) చొప్పరి నవీన్(28), వీరంతా కలిసి మృతున్ని కార్లో వెంట తీసుకొని మేడారం శివారులో గల అడవిలో కత్తితో పొడిచి చంపి, ఆ తర్వాత మృతదేహం పై పెట్రోల్ పోసి అంటించారని డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. ఈ నేరంలో పాల్గొన్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సిఐ డి నరేష్ కుమార్, భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్

**భూపాలపల్లి, మహా :** ఉమ్మడి వరంగల్ జిల్లా పిఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయలో 9, 11వ తరగతి 2026 27 విద్యాసంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు గడువు: 2025 సెప్టెంబర్ 23. ఎంపిక పరీక్ష తేదీ: 2026 ఫిబ్రవరి 7. అర్హతలు: అభ్యర్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా వారై ఉండాలి. 9వ తరగతికి దరఖాస్తు చేసుకునేవారు 2025 2026 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఉండాలి, అలాగే మే 1, 2011 నుండి జూలై 31, 2013 మధ్య జన్మించి ఉండాలి. 11వ తరగతికి దరఖాస్తు చేసుకునేవారు 2025 2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతూ ఉండాలి, అలాగే జూన్ 1, 2009 నుండి జూలై 31, 2011 మధ్య జన్మించి ఉండాలి. దరఖాస్తు విధానం: ఎన్వీఎస్ వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.మరియు క్రింది లింకు ద్వారా కూడా దరఖాస్తు చేసుకోగలరని విద్యాలయ ప్రిన్సిపాల్ బి పూర్ణిమ గారు తెలిపారు తరగతి 9 : https://cbseitms.nic.in/2025/nvsix_9/ తరగతి 11: https://cbseitms.nic.in/2025/nvsxi_11/Index/Index?aspxerrorpath=/2025/nvsxi_11/registrationclassXI

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత రవాణా బస్సు సౌకర్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, మహా :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు, విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు టెలిపారు. శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో గురు పూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన, డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని, గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. విద్యా బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులను విదేశాలకు పంపి ఆధునిక విద్యా విధానాలపై అధ్యయనం చేయించి అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 11 వేల ఉపాధ్యాయుల నియామకాలు, పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వాహనాలు ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. సర్కారు పాఠశాలల్లో సీటు కావాలనే పరిస్థితి రావడం లక్ష్యమని, అందుకోసం మౌలిక సదుపాయాల కల్పనకు సీఎస్ఆర్, సిడిపి, మినరల్ డెవలప్‌మెంట్ నిధులు వినియోగిస్తామని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందరం కలసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ ద్యేయమని, విద్యకు ప్రధమ ప్రాధాన్యతనివ్వడమేనని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సమాంతరంగా కృషి చేస్తున్నామని, గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఉపాధ్యాయుల మోటివేషన్ తోనే కలెక్టర్ ను అయ్యా...**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకు వెళ్ళే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతమైన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అభినందించారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధం అయ్యానని. తల్లి లెక్చరర్ తండ్రి ప్రిన్సిపల్ కావడం తన ఉన్నతికి దోహదపడిందని కాబట్టే తాను ఐ ఏ ఎస్ కాగలిగానని తెలిపారు. ఉపాధ్యాయులు కృషిని అభినందిస్తూ, ఇదే కృషితో మన జిల్లా ఉత్తమ ఫలితాలతో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో పలికిన లడ్డు ధర 3లక్షల 60వేలు



**వరంగల్ మహా;** ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్ ఎల్లం బజార్లో ఆకుతోట సంజు ఆధ్వర్యంలో 45 అడుగుల భారీ విగ్రహన్ని గత రెండు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నారు. శనివారం ఈ 45 అడుగుల భారీ విగ్రహం నిమజ్జనానికి ముందు ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. అనంతరం 45 కిలోల గణపతి లడ్డూను వేలం పాట వేయగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటీపడ్డారు. చివరకు రూ 3 లక్షల 60 వేల కు రమేష్ దంపతులు గణపతి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆకుతోట సంజు, కమిటీ సభ్యులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కంకణ ధారి జ్యోతిష్య బ్రహ్మ , కాళేశ్వరం సుమన్ శర్మ, మణికంఠ శీను, తదితరులు ఉన్నారు.

# పీసీబీ శాస్త్రవేత్తల సమస్యలు పరిష్కరిస్తాం

## రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ మహా;** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్తల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ నేతృవంలో ఆ సంఘం జనరల్ సెక్రటరీ, కార్యనిర్వాహక సభ్యులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మొట్ట మొదటి రిజిస్టర్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేశామని మంత్రి సురేఖ కు వివరించారు. తమ సమస్యలను ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి తెలియచేయడానికి పర్యావరణ కాలుష్యం నిరోధించడానికి ఈ అసోసియేషన్ కృషి చేస్తుందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సైంటిఫిక్ అసోసియేషన్ ఏర్పడిన సందర్భంగా మంత్రికి తమ సమస్యలు, ఇంకా విధులలో తమకు జరుగుతున్న వివక్షతను తెలియజేశారు. విధులలో సముచిత ప్రాధాన్యత, ప్రాతినిధ్యం కల్పించటం లేదని తెలిపారు. ఇటీవల ప్రతిపాదించిన 42 పోస్టుల లో కేవలం ఎనిమిది పోస్టులు మాత్రమే శాస్త్రవేత్తలకు కేటాయించి మిగతా అంతా ఇంజినీరింగ్ పోస్టుల తో కొత్త జోనల్, రీజనల్ ఆఫీసుల ఏర్పాటుకు ప్రతిపాదించారన్నారు. జోనల్ ఆఫీసుల్లో ఏర్పాటుకు జోనల్ ల్యాబ్ కూడా ఉండాలని, కాని వాటిని ప్రతిపాదించలేదని చెప్పారు. ఈ విధంగా అన్నింట తమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వివరించారు. శాస్త్రవేత్తల కు కనీసం ఆఫీస్ లాగిన్ ఐడీలు కూడా ఇవ్వకుండా వారిని పర్యావరణ, పరిశ్రమలలో నమూనాలను సైతం సేకరించడానికి వినియోగించటం లేదని మంత్రికి తెలిపారు. కాగా, వీరి విజ్ఞప్తి మేరకు పీసీబీలో జరుగుతున్నా వివక్షకు సంబంధించి పూర్తి వివరాలు తెప్పించుకుని పరిశ్రమల తనిఖీల్లో ఒక శాస్త్రవేత్త ను విధిగా ఉండాలన్న నిబంధనను విధిస్తామని హామీ నిచ్చినట్టు తెలిసింది. ఇక లాగిన్ ఐడీ అన్నది ప్రతి అధికారికి ఇవ్వటానికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు శాస్త్రవేత్తలు చాలా ముఖ్యం కావున అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగల్లు,మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీలో బుద్ధినాథ్, శివశక్తి యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరునికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్ర నివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని అనుగ్రహం మన అందరిపై ఉండాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో తరుణ్ నాయక్, కన్న, ఎంగలి తరుణ్, కుమార్ గౌడ్, గుద్దేటి మహేష్, రాజు, శివ, కోట్ల గౌతం, ఆకాష్, అక్షయ్, కోట్ల వెంకటేష్, ఉమాపతి గౌడ్, సందర్భగౌడ్,ఎంగలి యాదగిరి, ఎంగలి రఘు, ఎంగలి శ్రీధర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, సైదులు గౌడ్, కమిటీ సభ్యులు చలిచీమల సతీష్, కృష్ణ, శివ, కార్తీక్, రాఘవేందర్, కృష్ణ, మహేష్, రాకేష్, భరత్, జంగయ్య, బాబు, ప్రవీణ్, గణేష్, జగన్, వినయ్, కృష్ణయ్య, చింటూ, శివ, తరుణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్ ముసిలయ్య సేవలు మరువలేనివి

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**షాద్ నగర్, మహా:** నందిగామ మండలం నర్సప్ప గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ గోవింద్ ముసిలయ్య వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొని గోవింద్ ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు.సర్పంచ్ గా ఎంపీటీసీగా గ్రామానికి ముసిలయ్య సేవలు మరువలేనివాని,అయన అడుగు జాడల్లో అయన కుమారులు నడవడం సంతోషకర విషయమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ,మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ చైర్మన్ మామిల్ల విట్టల్,మాజీ సర్పంచ్ లు యంపిటిసిలు గోవింద్ అశోక్,జెకె నరసింహ,జట్ట కుమార్,కట్న శ్రీశైలం బిఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, సుదర్శన్ గౌడ్,శేఖర్,క్రిష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్,జె సురేందర్, రాజు ,క్రిష్ణ,కె యాదగిరి, కే.భూపాల్, ఎంకిర్యాల నర్సిమా గౌడ్, జె మల్లేష్,ఈదులపల్లి నర్సిమ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో చరికొండ

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**ఆమనగల్లు,మహా:** నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఇన్స్పెక్టర్ గంగాధర్ అన్నారు. కడ్తాల మండలం చరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను, ఎస్ఐ వరప్రసాద్,మాజీ ప్రజాప్రదినిధులు, గ్రామస్తులతో కలిసి ఇన్స్పెక్టర్ గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్వీయా రక్షణ కోసం మండలంలో మిగిలిన గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు.గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు.గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సమాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీస్ వారికి అందించాలన్నారు. ప్రజలు యువకులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలన్నారు.

# లంబోదరుని కటాక్షం ప్రజలపై ఉండాలి

## నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మసాబ్ చెర్వు వద్ద నిర్వహిస్తున్న, వినాయక నిమజ్జన కార్యక్రమానికి, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించిన అయన, వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రమాదాల బారిన పడకుండా, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ... వినాయక చతుర్థి సందర్భంగా గత తొమ్మిది రోజులుగా ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నవరాత్రులు కొలువుదీరిన గణనాథుని యొక్క సేవలో పరవశించి, ఆయన నామస్మరణ చేసుకుంటూ తమ యొక్క కోరికలు కోరుకుని విజయం సాధించాలనే సంకల్పంతో, ఆ యొక్క లంబోదరుని పూజించడం జరుగుతుందని, ఆ యొక్క వినాయకుని కటాక్షం అందరిపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ముత్యాల రాజశేఖర్ రావు, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, దన్ రాజ్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నూతన కమిటీ ఎన్నిక

## అంగన్వాడీ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు.. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు



**రంగారెడ్డి జిల్లా మహా:** శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ సమావేశం నిర్వహించి, నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లకు రోజురోజుకు పని భారం విపరీతంగా పెరిగిందని, పని భారం వల్ల అంగన్వాడీ టీచర్లు అనారోగ్యాల పాలవుతున్నారని అయినా ప్రభుత్వం వారికి పని భారాన్ని తగ్గించడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అంగన్వాడి చర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఫేస్ క్యాప్చర్ తొలగించాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో ఏదైనా ఒకటి కొనసాగించాలని అన్నారు. ఎందుకంటే రెండు యాప్ లలో ఒకే రకమైన పని విధానం ఉందని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసే ఆహార సామాగ్రి నాణ్యమైనవి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా తుప్పరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల స్వప్న, కోశాధికారిగా మున్నూరు ఉమారాణి, ఉపాధ్యక్షురాలుగా రాధా, ప్రవీణ, పద్మ రాణి, ప్రేమలత, సహాయ కార్యదర్శులుగా కవిత, సరస్వతి, భూదేవిని, మరో 20 మందిని ప్రాజెక్టు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సిఐటియు ఎర్రజెండా అనేక పోరాటాలు నిర్వహించిందని, భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని అంగన్వాడీ టీచర్లకు పని భారం తగ్గే విధంగా ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించకుండా, గత 20, 30 సంవత్సరాల నుంచి ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను బలోపేతం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



### లక్ష్మీపతి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్

# తీర్థం పుచ్చుకున్న బిజెపి కార్యకర్తలు

**రంగారెడ్డి జిల్లా మహా:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధికి ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీలోకి నల్లవెల్లి గ్రామ బిజెపి కార్యకర్తలు. యాచారం మండలం, నల్లవెల్లి గ్రామానికి చెందిన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, మాజి ఎంపిటిసి ఈదులకంటి లక్మిపతిగౌడ్ ఆధ్వర్యంలో నల్లవెల్లి గ్రామ బిజెపి పార్టీ యువ నాయకులు రమావత్ చందర్, వారితో పాటు పలువురు యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో నియోజకవర్గ ఘనంగా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, మల్లవెల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందని లక్ష్మీపతి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు బాగున్నాయని, ప్రజలకు తన వంతు సహాయం చేయాలన్న కృషితో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కానమోని జంగయ్య, ఉపాధ్యక్షులు కాసాని వెంకటయ్య, కార్యనిర్వహణాధికారి యెమ్మె శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు గొరిగె హరికిషన్, సేవాదల్ మండల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంభాలపల్లి రమేష్, నాగిళ్ళ బుచ్చయ్య, రత్నాల జంగయ్య, సోమయ్య, రాములు, జంగయ్య, సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులు

**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లోని బి ఆర్ ఎన్ మహారాజ్ మండపం నిర్వాకులు గణనాథుని నిమజ్జనానికి డప్పుల మేళ తాళాలతో అంగరంగ వైభవంగా చిందులు వేస్తూ గణేష్ మహరాజ్ కి జై అంటూ మండపం నిర్వాహకులు సంతోష్ గౌడ్, కిషోర్ కుమార్, రవి ముదిరాజ్, సోమ శ్రీనివాస్ గుప్తా, జగన్, సురేష్, సాయికిరణ్ మల్లేష్ గుప్తా, అగీలే భర్యాష్ తూ జల్దిహ అంటూ శోభాయాత్రగా నిమజ్జనానికి బయలుదేరారు.

# ఆరుట్ల చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

## పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు



**రంగారెడ్డి జిల్లా మహా:** మంచాల మండల పరిధిలోని, ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఏసీబీ కేపీవీ రాజ్, వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణపతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల సీఐ మధు, ఎస్సై నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, మార సురేష్, సాతిరి ఎల్లేష్, రావుల భాషయ్య గుడిమల్ల చంద్రయ్య, చండీశ్వర్ యూత్ అధ్యక్షులు చెరుకు శేఖర్, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు



- నందిగామలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- హాజరైన రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యే
- ఇప్పటికే ఏడు లక్షల రేషన్ కార్డుల మంజూరు
- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా మహా :** రాబోయే రోజుల్లో మూడు విడతల్లో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం, అప్పారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టు పెట్టైన రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి పదేళ్లు ప్రజలను మోసం చేసిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం ఏడు లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని, రైతు రుణమాఫీ, సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం (0%) వడ్డీ లేని కోట్ల రూపాయల రుణాలను అందజేస్తుందని చెప్పారు. అప్పారెడ్డి గూడలో మొత్తం 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 9 ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉండగా, పూర్తైన నాలుగు ఇండ్లను మంత్రులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు సభలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, హౌసింగ్ పీడీ నాయక్, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులు ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు



**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం హైకోర్టు న్యాయమూర్తులు అభినందన్ కుమార్ షావలి ,విజయ్ సేన్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. మహేశ్వరంలో సబ్ కోర్టు ప్రారంభానికి వచ్చిన జిల్లా జడ్జి కరుణ కుమార్, హైకోర్టు జడ్జిలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఆమనగల్లు కోర్టులో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయారు. ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అనువైన భవనాలు నిర్మించేలా చూడాలని, ఆమనగల్లు లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని, షాద్నగర్ కోర్టు పరిధిలో ఉన్న ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కేసులను మహేశ్వరం మార్చాలని హైకోర్టు న్యాయమూర్తులను అభ్యర్థించగా సానుకూలంగా స్పందించినట్లు యాదిలాల్ తెలిపారు. హైకోర్టు జడ్జిలను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కోశాధికారి కృష్ణ, సభ్యులు గణేష్ ,జగన్ గౌడ్ ,మల్లేష్, శేఖర్ ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### గణేష్ నవరాత్రులో చివరి పూజలు నిర్వహించిన

# కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, మహా :** మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని పలు వినాయకలను బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల నుండి నిమజ్జనానికి తరలిస్తున్న మండపం నిర్వాహకులకు గణనాథులకు స్వాగతం స్వాగతం పలుకుతూన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు కన్నుల పండుగగా వైభవంగా కొనసాగాయిఅన్నారు. అదే విధంగా మండపం నిర్వాహకులకు నిమర్జనానికి సంబంధించి యువకులకు తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనానికి వెళ్లాలని సూజించారు. పండుగను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో నిమర్జనం వేడుకలు జరుపుకోవాలి. ఇబ్బందులు తలెత్తకుండా మండపం నిర్వాహకులు శోభాయాత్రలో పాల్గొని యువకులు పోలీసులకు సహకరిస్తూ సమన్వయంతో వ్యవహరించాలన్నారు.



### రికార్డు ధరలు పలికిన గణనాథుని

# లడ్డు ప్రసాదాలు

**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ సన్ సిటీ కీర్తి రిచ్మండ్ విల్లాస్ లోని గణనాథుని లడ్డు ప్రసాదాన్ని విల్లాలోని వారు నాలుగు టీములుగా అయ్యి వేలం పాటలు పాల్గొన్నారు. అందులో బాల గణేష్ టీం సభ్యులు 2 కోట్ల 32 లక్షలకు దక్కించుకున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ స్టార్స్ భక్త సమాజ్ గణేశ్ లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో 12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే ఈసారి రూ 1 లక్ష 35000 రూపాయలు అధికంగా పలికింది. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో బి ఆర్ ఎన్ కా మహారాజ్ మండపం లోని గణేష్ లడ్డును 5 లక్షల 55 వేల 555 రూపాయలకు బండారి శ్రీనివాస్ సొంతం చేసుకున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వెల్లంకి నగర్ లో హిందువు వికాస్ గణేష్ ఉత్సవ కమిటీ గణనాథుని లడ్డు ప్రసాదాన్ని నాలుగు లక్షల రూపాయలకు మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్ దంపతులు సొంతం చేసుకున్నారు. శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు ప్రసాదాన్ని గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, లక్ష 80000 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మండపం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో

# వ్యక్తి మృతి



**రంగారెడ్డి జిల్లా మహా:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, మంఖాల గ్రామానికి చెందిన, బరిగల నర్సింగ్ రావు(27) అనే వ్యక్తి, వండర్లాలో ప్రైవేట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడు గత రాత్రి ఉద్యోగం ముగించుకొని, వండర్లా నుండి తుక్కుగూడ వైపు సర్వీస్ రోడ్ లో, తన మోటార్ సైకిల్ పై వస్తుండగా మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో, తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని, ఇబ్రహీంపట్నం సర్కారు దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



### కాముని చెరువులో నిమజ్జనా ప్రక్రియను

## పరిశీలించిన సైబరాబాద్ సీపీ

# అవినాష్ మహంతి

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న వినాయక నిమజ్జనా ప్రక్రియను శనివారం సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి పరిశీలించారు. సైబరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతున్నాయని సైబరాబాద్ సీపీ తెలిపారు. ఆదివారం ఉదయం వరకుదాదాపుగా నిమర్జనం ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, ఎసిపి శ్రీకాంత్ గౌడ్, ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, సీ ఐ బాలరాజు, ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్, మున్సిపల్, ఫైర్, హైడ్రా, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పత్తి కుంట చెరువు వద్ద భారీ బందోబస్తు




**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వినాయకులు గణేష్ నవరాత్రులను పూర్తి చేసుకుని శోభాయాత్రగా నిమజ్జనానికి పత్తి కుంట చెరువుకు బయలుదేరాయి. పత్తి కుంట చెరువు వద్ద డిసిపి చింతమనేని శ్రీనివాస్ నేతృత్వంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహా పత్రిక 07
ANN తెలుగు
ఆదివారం, హైదరాబాద్ | 07-09-2025 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM





# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి సీతక్క

**ఆదిలాబాద్,మహా :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం ఆదిలాబాద్ కు విచ్చేసారు. మహారాష్ట్ర లోని వార్దా లో గల సేవాగ్రామ్ సందర్శనకు వెళ్తూ ఉదయం పట్టణంలోని కైలాష్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ ను సందర్శించారు. ఆమెకు స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కాసేపు జిల్లా రాజకీయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం,స్థానిక ఎన్నికలు తదితర విషయాలపై చర్చించారు. అనంతరం ఆమె తో పాటు కంది శ్రీనివాస రెడ్డి,జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ కూడా వార్దా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి ,నాయకులు గిమ్మ సంతోష్ ,లోక ప్రవీణ్ రెడ్డి , రావుల సోమన్న యాదవ్ , జాంటీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లకు సత్కారం




**ఆదిలాబాద్ మహా :** విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందని, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా వారిని ప్రోత్సహించాలని, అలాగే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే శంకర్ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్లో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా నిర్వహించిన ప్రైవేట్ టీచర్ల సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు మెమోంటోలు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 55% విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే చదువుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు , ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాల పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో ప్రైవేట్ స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అన్ని అర్హతలు గల ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయించాలని విద్యాసంస్థలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావు , సెక్రటరీ ఆదినాద్ , ట్రెజరర్ పటాస్కర్ , అడ్వైజర్ పురుషోత్తం , కరస్పాండెంట్ రమణ స్వామి , స్వత్మారాం ,, హామీర్ , రామకృష్ణ , షబ్బీర్ ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా...

### హైకోర్టు జడ్జీ సుజన



**ఆదిలాబాద్ మహా :** న్యాయవాదుల సమస్యల పరిష్కరం కోసం తన వంతు కృషి చేస్తానని హైకోర్టు జడ్జీ, జిల్లా అడ్మిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సుజన అన్నారు. శనివారం జిల్లా కోర్టుకు వచ్చిన ఆమెను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా బార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కార్యవర్గం పరిచయం చేసుకోని న్యాయవాదుల పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అన్ని బార్ అసోసియేషన్ల కంటే ఆదిలాబాద్ బార్కు మంచి పేరుందన్నారు. జిల్లాలో అమయక ప్రజలు ఎక్కువగా ఉంటారని వారికి సత్వర న్యాయం అందించేలా న్యాయవాదులు తమ వంతు పూర్తి సహకారం వారికి అందించాలన్నారు. మనం చేసే పనిలో నిజాయితీ ఉంటే అదే తమను పై స్థాయికి తీసుకెళ్లుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి ప్రభాకర్ రావు ,న్యాయ మూర్తులు శివరాం ప్రసాద్ , కుమార్ వివేక్, లక్ష్మీకుమారి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్ ,ప్రధాన కార్యదర్శి శర్మ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా జిఎంను కలిసిన ఎస్సీ ఎస్టీ సంఘం



**మందమర్రి, మహా :** మందమర్రి ఏరియాలో కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన జిఎం రాధా కృష్ణను ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదివరకు పదవిలో కొనసాగిన జిఎం జి దేవేందర్ బదిలీపై వెళ్లగా తన స్థానంలో గత రెండు రోజుల క్రితం నూతన జిఎంగా రాధాకృష్ణ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డిప్యూటి ప్రధాన కార్యదర్శి కనుకుల తిరుపతి, ఉపాధ్యక్షులు దాసరి సుదర్శన్, కార్యదర్శి నాయిని శ్రీనివాస్,అసం శంకర్, పురుషోత్తం, కల్వల శ్రీనివాస్, పున్నం, పోషం,కృష్ణ, పుల్యాల సతీష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణను సన్మానించిన కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి, మహా;** సామాజిక ఉద్యమ నాయకులు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు , పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను బిజెపి రాష్ట్ర కార్వర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, బిజెపి నాయకులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, అధి కార ప్రతినిధి కృష్ణ దేవరాయలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తో ఉన్న ఫొటోను బహుకరిచారు. శనివారం రోజు తాండూరు మండల కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆయనను కలిసి సన్మానించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా అభినందనలు తెలిపారు. బిజెపి నాయకులు గోవర్ధన్, తాండూరు మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘర్ష శీతల్ పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామ సీమల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు




**బెల్లంపల్లి, మహా:** తెలంగాణ గ్రామ సీమల్లో అన్ని రంగాలతో పాటు వైద్య రంగం కూడా ఎంతో పురోగతి ప్రారంభమైంది.పల్లెలకు సైతం సూపర్ స్పెషాలి టీ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈసంజీవని టెలీ మెడిసిన్ రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తోంది. 2018లో ప్రారంభించిన ఈసంజీవని సేవలు మరింతగా విస్తరిస్తున్నాయి. ..ఈ సంజీవని ఎలా పనిచేస్తుంది... పీహెచ్సీలలో ఉన్న వైద్యులు, సిబ్బంది.. అక్కడికి వచ్చిన రోగుల చేత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీపంలోని స్పెషాలిటీ హబ్ లోని వైద్యులతో మాట్లాడిస్తారు. దీంతో స్పెషాలిటీ వై ద్యులు ఏ వైద్యం అందించాలో ప్రిస్క్రి ప్షన్ ద్వారా పీహెచ్సీ వైద్యులకు సూచిస్తారు. అవసరమైతే సదరు రోగిని చికిత్స కోసం సమీపంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లేదా ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలిస్తారు. రాష్ట్రంలో 2022 నుంచి ఇప్పటి వరకు 2.52 కోట్ల జన రల్ కన్సల్టేషన్ వైద్య సేవలు, 17.6 లక్షల సూపర్ స్పెషాలిటీ కన్సల్టేషన్ సేవలూ అందాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సంజీవని (esanjeevani.mohfw.gov.in) వెబ్‌సైట్ లింక్ ద్వారా ఈ సేవలు అందిస్తున్నారు. ..పీహెచ్సీలోనే స్పెషాలిటీ సేవలు.. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడి యాట్రిక్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, డెర్మ టాలజీ, జనరల్ సర్జరీ, ఫిజియోథరెపీ, అప్తల్మాలజీ, నెఫ్రాలజీ, సైకియాట్రి, ఎండోక్రైనాలజీ, పల్మనాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, న్యూరాలజీ, యురాల జీ, కార్డియాలజీ, ఆంకాలజీ వైద్య సేవలు పీ హెచ్‌సీలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందిస్తారు. ఇప్పటి వరకు 4,11,304 మంది రోగులకు జనరల్ మెడిసిన్, 3,01,949 మందికి గైనిక్, 1,91,674 మందికి పీడియాట్రిక్ వైద్య సేవలు అందించారు. ..వెయ్యి మంది ప్రత్యేక వైద్యులు.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 77 స్పెషా లిటీ హబ్‌ల ద్వారా వెయ్యి మంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. జిల్లా ఆసు పత్రులు, ఏరియా ఆసుపత్రులను ఈ స్పెషాలిటీ వైద్యానికి హబ్‌గా మార్చా రు. స్పెషాలిటీ వైద్యులు 20 రకాల స్పెషాలిటీస్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిత్యం రోగులకు వైద్యం చేస్తు న్నారు. ఈ ప్రిస్క్రిప్షన్, ఈ హెల్త్ రికార్డు వంటి సదుపాయాలతో వైద్యు లు ఆన్‌లైన్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి

## ఎర్రకోటకే కన్నం..!

### రూ. కోటి విలువగల రెండు కలశాలు చోరీ

బంగారం, వజ్రాలు పొదిగిన కలశం మాయం

కేసు నమోదు.. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు



**ఢిల్లీ, మహా:** ఢిల్లీలోని ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల ఎర్రకోటలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువ గల రెండు కలశాలు చోరీకి గురైనట్లు అధికారులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం పూజ కోసం తాను తీసుకొచ్చిన 760 గ్రాములు బంగారు కలశం, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ ఎర్రకోట నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని.. అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజాసామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి.. రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి.. గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## అమెరికా పత్తిపై సీపీయం నిరసన




**ఆదిలాబాద్ మహా :** అమెరికా పత్తి వద్దు ఆదిలాబాద్ పత్తి ముద్దు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా పత్తికి నిరసన బస్టాండ్ ఎదుట అమెరికా పత్తి దగ్ధం కార్యక్రమం నిర్వహించారు. అమెరికా నుండి జీరో టారీఫ్ తో పత్తి దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవలిని రవికుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుంది అని అన్నారు. ఆదిలాబాద్ ని ఆసియా ఖండంలోనే అత్యంత నాణ్యమైన పత్తి అన్నారు. అలాంటి రైతులు భవిష్యత్తులో పత్తిని గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక అప్పుల పాలై పత్తి పంటను పండించడమే మానేస్తారని అన్నారు.ఆదిలాబాద్ మార్కెట్ పత్తి పంటనే ప్రధాన ఆధారం రైతులు దివాలా తీస్తే అనువారియంగా దీని యొక్క ప్రభావం అన్ని రంగాల మీద పడుతుందని అన్నారు తద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థికంగా దివాలా తీస్తుందని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ విధానాన్ని ప్రజలందరూ, రైతులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కార్యదర్శి మల్లేష్, నాయకులు లంకా రాఘవులు, బండి దత్తాద్రి ,కిరణ్ , సచిన్, మంజుల ,సురేంద తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం-దేవరపల్లి నేషనల్ హైవే ఓ గేమ్ ఛేంజర్

### మున్నేరు బ్రిడ్జి రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నవంబరు నాటికి పూర్తి

నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మహా:** సూర్యాపేట నుంచి దేవరపల్లి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. దంసలాపురం వద్ద జాతీయ రహదారి ఎంట్రీ, ఎగ్జిట్, మున్నేరు బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నుంచి దేవరపల్లి నేషనల్ హైవే గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గేమ్ ఛేంజర్‌గా మారుతుందన్నారు. ఈ రహదారి పూర్తయితే ఖమ్మం నుంచి రాజమండ్రికి గంటన్నర సమయంలో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా విశాఖపట్నం, ఒడిశా వెళ్లేవారికి దాదాపు 150 కి.మీ ప్రయాణం తగ్గుతుందన్నారు. ఖమ్మం నగరంలోని దంసలాపురం ఎగ్జిట్ ప్రణాళికలో లేనందున పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. ఈ పనులతోపాటు మున్నేరు బ్రిడ్జి రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నవంబరు నాటికి పూర్తవుతాయని చెప్పారు. ఖమ్మం నుంచి కల్లూరు వరకు వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని హైవే అధికారులను మంత్రి ఆదేశించారు. రూ.3500 కోట్లతో నేషనల్ హైవే పనులు కొనసాగుతున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## కేయూ ఓపెన్ పీజీ, డిగ్రీ కోసం 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోండి

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలోని SDLCE స్టడీ సెంటర్ లో ప్రవేశాలు**

**పీజీలో ఎంఏ అన్ని సబ్జెక్టులు మరియు ఎంకామ్, డిగ్రీలో అన్ని కోర్సులు అందుబాటులో కలవు**

**ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి,మహా:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య (SDLCE) పిజి మరియు డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025 26 లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 10వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏలో అన్ని సబ్జెక్టుల లో, ఎం.కామ్ చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు.దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్ 770 ద్వారా, మరియు డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్ 043 ద్వారా ఆన్లైన్ లో www.sdlceku.co.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గలకాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అడ్మిషన్ అప్లికేషన్ ఫామ్స్ నింపి అందజేయాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు.

# 70 శాతం పూర్తి..

## స్పిరిట్ పై షాకింగ్ అప్‌డేట్ ఇచ్చిన సందీప్ రెడ్డి



ప్రభాస్ స్పిరిట్ సినిమా గురించి దర్శకులు సందీప్ రెడ్డి వంగా అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా ఆయన ఒక టీవీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే స్పిరిట్ సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. యానిమల్ సినిమా తర్వాత సందీప్ తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ చిత్రం షూటింగ్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆయన అన్నారు. స్పిరిట్ సినిమా గురించి సందీప్ రెడ్డి ఇలా అన్నారు. ' ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే 70శాతం బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ పూర్తి చేశాం. గతంలో యానిమల్ సినిమా సమయంలో కూడా షూటింగ్ కంటే ముందే 80శాతం బీజీఎమ్ వర్క్ పూర్తి చేసి.. ఆ తర్వాతే సెట్స్ మీదికి వెళ్లాం. ఇలా చేయడంలో వల్ల సీన్ ఎలాంటి ఔట్‌పుట్ వస్తుందో తెలిసిపోతుంది. ఆపై సమయంతో పాటు ప్రొడక్షన్ వర్క్ కూడా చాలా తగ్గుతుంది. ప్రభాస్‌తో నాకు చాలా సన్నిహితం ఉంది. నేను ఊహించిన దానికంటే చాలా ఎక్కువగానే ఈ సినిమాకు సహకరించారు. పాన్ ఇండియా రేంజ్ హీరో అనే ఫీలింగ్ ఆయనలో కనిపించదు. త్వరలో ప్రభాస్‌తో కలిసే వస్తాం' అంటూ సందీప్ చెప్పారు. ఈ చిత్రంలో ప్రభాస పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌పాత్రలో కనిపించనున్నారు. కాగా ఈ చిత్రకథలో ఫ్లాష్‌బ్యాక్ ఉందట. ఈ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ మాఫియా నేపథ్యంలో ఉంటుందని, ఆ సన్నివేశాల్లో ప్రభాస్ మాఫియా డాన్‌లా కనిపిస్తారని సమాచారం. త్రిప్తి డిమ్రి ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్న విషయం తెలిసిందే.. సందీప్ రెడ్డి వంగా సినిమాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించి క్రేజ్ తెచ్చుకున్న సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ స్పిరిట్ కోసం పని చేస్తున్నారు. యానిమల్‌లో కొన్ని పాటలతో పాటు రావణాసుర, డెవిల్ తదితర సినిమాలకూ ఆయన సంగీత వహించారు.

# మగాళ్లూ..కన్యత్వం గురించి

# లైట్ తీస్కోండి

## అది ఒక్కరాత్రి మేటర్



సెలబ్రిటీల వ్యాఖ్యలు ఇటీవల రేపుతున్నంత దుమారం మరేవీ రేపడం లేదనేది వాస్తవం. విభిన్న రకాల మాధ్యమాలు అందుబాటులోకి రావడం, వాటిలో వారు తమ అభిప్రాయాలను పంచుకోవడం, అనేక వేదికల మీద ఇంటర్వ్యూలలో మాట్లాడే మాటలు.. వాటిలో ఏ కాస్త తేడా ఉన్నా అవి స్వల్ప కాలంలోనే వైరల్ అయి ఆ సెలబ్రిటీల గొంతులో పచ్చి వెలక్కాయలా మారడం చూస్తూనే ఉన్నాం.

అదే విధంగా ఇటీవల మరో సెలబ్రిటీ చేసిందంటూ వెలుగులోకి వచ్చిన వ్యాఖ్యలు పెను సంచలనం కలిగించాయి. సంప్రదాయాలకు, నైతికతకు విలువిచ్చే భారతీయుల మనోభావాలు గాయపడే విధంగా మాజీ మిస్ వరల్డ్ ప్రస్తుత హాలీవుడ్ నటి, పాశ్చాత్యుడిని పెళ్లాడిన ప్రియాంక చోప్రా వ్యాఖ్యానించారంటూ వార్తలు వచ్చాయి.

ప్రస్తుతం ప్రియాంక చోప్రా టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు సరసన రాజమౌళి సినిమాలో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మధ్య ఆమె 'కన్యత్వం ఒక రాత్రిలో ముగుస్తుంది, కానీ మర్యాదలు శాశ్వతంగా ఉంటాయి' కాబట్టి మగవాళ్లు కన్యల కోసం వెదకి వేసారి పోవాల్సిన అవసరం లేదనీ మనిషిగా పరస్పర మర్యాదలు ముఖ్యం అంటూ ఆమె చేసిందన్న వ్యాఖ్యల్ని అనేక మాధ్యమాలు హైలెట్ చేశాయి.

సహజంగానే ఈ వ్యాఖ్యలు చాలా త్వరగా వైరల్ కావడంతో విపరీతమైన దుమారం చెలరేగింది. దీనిపై అప్పట్లో నెటిజన్లు తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మొదటి నుంచీ పాశ్చాత్య పోకడల్ని ఇష్టపడే వ్యక్తిగా ప్రియాంక చోప్రా కు ఉన్న పేరు ఈ వ్యాఖ్యలు ఆమే చేసిందంటూ అత్యధికులు నమ్మేందుకు కూడా దోహదం చేసింది. గత కొంత కాలంగా ప్రియాంక మన బాలీవుడ్ సినిమాల కంటే ..హాలీవుడ్ సినిమాల్లో మాత్రమే ఎక్కువగా కనిపిస్తుండడం వంటివి కూడా దీనికి కొంత వరకూ కారణం. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

ఈ చిచ్చు రాజుకున్న కొన్ని రోజుల తర్వాత తీవ్రత గమనించిన ప్రియాంక నష్ట నివారణ చర్యలకు దిగారు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని ఆమె ఖండించారు. ఆ మాటలు తనవి కాదంది, 'ఏదైనా సరే ఆన్‌లైన్‌లో ఉన్నంత మాత్రాన అది నిజం కాదు' అని ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తను ఖండించారు. తనదిగా సూచించే ఈ కోట్ నకిలీదని వైరల్ కావడానికి పన్నిన వ్యూహమని ఆమె ఇన్‌స్ట్రాగామ్‌లో స్పష్టం చేసింది. ఇలా వైరల్ అయ్యేందుకు కూడా కల్పిత కంటెంట్ సృష్టిస్తున్నారని ఆన్‌లైన్ విశేషాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు దాన్ని ధృవీకరించుకోవాలని చోప్రా తన అభిమానులను కోరారు.

# లక్కీ ఛాన్స్..

## స్టార్ హీరోతో మీనాక్షి చౌదరి

సినిమా ఎల్లలు దాటి చాలా కాలమైంది. అది సినీ తారలకు పెద్ద వరంగా మారిందనే చెప్పాలి. ముఖ్యంగా హీరోయిన్లకు ప్రయోజనంగా మారింది. ఒక భాషల్లో అవకాశాలు తగ్గాయనుకుంటే వెంటనే మరో భాష నుంచి పిలుపు వస్తోంది. నటి మీనాక్షిచౌదరికి అలాంటి అదృష్టమే పట్టిందిప్పుడు. టాలీవుడ్‌లో వరుసగా చిత్రాలు చేసిన ఈ అమ్మడికి ప్రస్తుతం అక్కడ అవకాశాలు తగ్గు ముఖం పట్టాయి. చివరిగా ఈమె తెలుగులో నటించిన సంక్రాంతికి వస్తున్నాం మంచి విజయాన్ని సాధించింది. దీంతో మరిన్ని అవకాశాలు వస్తాయని అందరూ అనుకున్నారు. అయితే అలాంటి పరిస్థితి రాలేదు. ఇక తమిళంలోకి విజయ్ ఆంటోని హీరోగా నటించిన కొలై చిత్రం ద్వారా ఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్రం పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేదు. ఆ తరువాత సింగపూర్ సెలూన్, విజయ్‌కు జంటగా ది గోట్ చిత్రాల్లో నటించారు. విజయ్‌కు జంటగా నటించే అవకాశం వచ్చినప్పుడు బాగా ప్రచారం పొందారు. కానీ, చిత్రంలో ఆమె పాత్ర మాత్రం పరిమితమే అయ్యింది. దీంతో ఇక్కడ కూడా అవకాశాలు అడుగంటాయి. అలాంటిది తాజాగా మరో లక్కీఛాన్స్ వరించిందన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న నటుడు ధనుష్. ఈయన నటించి, దర్శకత్వం వహించిన ఇడ్లీకడై చిత్రం త్వరలో తెరపైకి రానుంది. ప్రస్తుతం హిందీ చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్న ధనుష్ పోర్ తొళిల్ చిత్రం ఫేమ్ విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో నటిస్తున్నారు. ఇది ధనుష్ నటిస్తున్న 54వ చిత్రం అన్నది గమనార్హం. దీని తరువాత అమరన్ చిత్రం ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తన 55వ చిత్రంలో నటించడానికి సిద్ధం అవుతున్నారు. దీన్ని గోపురం ఫిలింస్ సంస్థ నిర్మించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇటీవలే విడుదల చేశారు. కాగా ఈ చిత్రంలో ధనుష్‌కు జంటగా నటి మీనాక్షిచౌదరిని నటింపజేయడానికి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అదే విధంగా ఒక హిందీ చిత్రంలోనూ మీనాక్షిచౌదరి నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# చదువుకునే వయసులో

# పెళ్లేంటి?

## లైఫ్ ఇంకా చాలా ఉంది!

## హీరోయిన్ కౌంటర్

కొందరు సెలబ్రిటీలతో సెల్ఫీ వరకే ఆగరు.. నన్ను పెళ్లి చేసుకుంటావా? గుండెల్లో పెట్టి చూసుకుంటా! అని సినిమా డైలాగులు కూడా పేలుస్తుంటారు. అలా చాలామంది హీరోయిన్లకు ఇలాంటి ప్రపోజల్స్ వస్తూనే ఉంటాయి. అందరూ ఇవి చూసి ఓ చిన్న నవ్వు నవ్వేసి లైట్ తీసుకుంటారు. తాజాగా మలయాళ హీరోయిన్ అవంతిక మోహన్ కు కూడా ఇలాంటి ప్రపోజలే వచ్చిందట! కాకపోతే ఆ కుర్రాడికింకా 17 ఏళ్లే!

**నువ్వింకా పిల్లాడివి**

పదేపదే పెళ్లి చేసుకోమని మెసేజ్‌లు చేస్తూ ఉండటంతో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించింది అవంతిక. కొంతకాలంగా నాకు మెసేజ్‌లు చేస్తూ ఉన్న ఓ చిన్ని అభిమానికి నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను. నీకింకా 16 లేదా 17 ఏళ్లు ఉంటాయనుకుంటా.. జీవితమంటే ఏంటో నీకింకా పూర్తిగా తెలీదు. ఏడాదికాలంగా నన్ను పెళ్లి చేసుకోమని వెంటపడుతున్నావ్.. కానీ, నువ్వింకా చిన్నపిల్లాడివి. మ్యారేజ్‌కు బదులుగా పరీక్షల కోసం ఆలోచించాల్సిన వయసులో ఉన్నావ్!

**నేను తల్లి అనుకుంటారు**

నీకంటే నేను చాలా పెద్దదాన్ని. ఒకవేళ మనిద్దరం పెళ్లి చేసుకున్నామనుకో.. అందరూ నన్ను నీ భార్య అనుకోరు, నీ తల్లిగా పొరబడుతారు. కాబట్టి బుద్ధిగా చదువుకో.. సరైన సమయం వచ్చినప్పుడు నీ లైఫ్‌లోనూ మంచి లవ్‌స్టోరీ ప్రారంభమవుతుంది అని చెప్పుకొచ్చింది. అవంతిక.. యక్షి ఫేత్‌ఫుల్లీ యువర్స్, గర, ఆలమరం వంటి పలు మలయాళ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో నటించిన ధీరమ్ మూవీ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈమె సినిమాలతో పాటు పలు సీరియల్స్ చేసింది. 2017లో అనిల్ కుమార్‌ను పెళ్లాడగా వీరికి రుద్రాన్ష్ అనే కుమారుడు సంతానం.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com